TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

హైదరాబాద్ సంపుటి : 1 సంచిక : 27 ఆదివారం, మే 5, 2024 కంప్లిమెంటరీ కాపీ పేజీలు : 4

## నేడు రాష్ట్రానికి రాహుల్, ప్రియాంక



2లో...

హైదరాబాద్,మే,4:
మరో వారం రోజుల సమయమే ఉంది. దీంతో కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరును మరింత పెంచింది.కాంగ్రెస్ అధిష్టాన పెద్దలతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీలు తెలంగాణకు రానున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో రెండు సార్లు రాష్ట్రంలో రాహుల్ ఎన్నికల ప్రచారం నిర్వహించేలా కాంగ్రెస్ షెడ్యూల్‌ను రూపొందించింది. ఆదివారం రాహుల్ రాష్ట్రానికి రానున్నారు. రేపు ఉదయం 11 గంటలకు నిర్మల్ బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు ఆలంపూర్ ఎర్రవల్లి చౌరస్తాలో రాహుల్ సభ ఉండనుంది.

## రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్రలు

- ఇది నిజం కాదని బిజెపి నేతలు చెప్పడం లేదు
- ఆర్ఎస్ఎస్ విధానాలు అమలు చేసే యత్నం
- రుణమాఫీ చేసి తీరుతాం..హరీష్ రెడీగా ఉండు
- కరెంట్ కోతలపై కెసిఆర్ విమర్శలు అర్థరహితం
- 7లక్షలకోట్లు అప్పు చేసి పెట్టిన ఘనుడు కెసిఆర్
- భద్రాద్రి కొత్తగూడెం సభలో సిఎం రేవంత్ వెల్లడి



కొత్తగూడెం,మే4: రిజర్వేసన్ల రద్దు చేస్తారని తాము చెబుతుంటే తెలంగాణ బిజెపి నేతలు ఎందుకు నోరు మెదపడం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఎజెండాలో రాజ్యాంగం రద్దు, రిజర్వేషన్ల రద్దు ప్రధానాంశంగా ఉందన్నారు. ఈ రెండు వద్దనుకుంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగూడెం జనజాతర సభలో రేవంత్ మాట్లాడుతూ.. ఆగస్ట్ 15 నాటికి రైతుల రెండు లక్షల రుణమాఫీ చేసి, చూపుతామని, హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని మరోమారు సవాల్ చేశారు. అలాగే కెసిఆర్ కరెంట్ కోతలపై చేస్తున్న విషప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్రంలోని ఏ సంకీర్ణంలో చేరతారో కేసీఆర్ చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్.. భాజపాలో చేరతారని మేం మొదటి నుంచి చెబుతున్నాం. కేంద్రంలో భాజపా చేసిన అన్ని చట్టాలకు భారాస మద్దతిచ్చింది. కాంగ్రెస్‌ను అడ్డుకునేందు కు ఆ రెండు పార్టీలు కలిసి కుట్రలు చేస్తున్నాయి. గుజరాత్‌ను ఓడిద్దాం.. తెలంగాణను గెలిపించుకుందాం రండి. రైతు భరోసా ఆగిపోయిందని కేసీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ నెల 9 లోగా ఒక్కరైతుకైనా బకాయి ఉంటే క్షమాపణ చెబుతా. పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ అమలు చేసి హరీశ్‌రావు నోరు మూయిస్తాం అన్నారు.

2లో...

## తెలంగాణపై బీజేపీ స్పెషల్ ఫోకస్



2లో...

### తెలంగాణకు మరోసారి అమిత్ షా..

హైదరాబాద్,మే,4: పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణపై బీజేపీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. అత్యధిక ఎంపీ స్థానాలు ఎలాగైనా గెల వాలని మోడీ, అమిత్ షాలు ఇప్పటికే పలుమార్లు పర్యటించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో మరో మారు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా పర్యటించనున్నారు. ఈ మేరకు అమిత్ షా షెడ్యూలు ఖరారు అయింది. రేపు మధ్యాహ్నం 1:55 గంటలకు బేగంపేటకు ఆయన చేరుకుంటారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి ఆసిఫాబాద్ జిల్లాకు మధ్యాహ్నం 3:05 గంటకు చేరుకుంటారు. మధ్యాహ్నం 3:20 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ సభలో షా పాల్గొంటారు.



## ప్రభుత్వాలు కూల్చడంలో బిజెపి నంబర్ వన్

### కామరెడ్డి జిల్లా రద్దు కాదన్న షబ్బీర్ అలీ

కామారెడ్డి,మే4 :
కామారెడ్డి జిల్లా రద్దు కావడమన్నది కల్ల అని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. ఇలాంటి దుష్ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. కామారెడ్డి జిల్లాను తీసేస్తారనేది పచ్చి అబద్ధమని.. జిల్లా మార్చే ప్రసక్తే లేదని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆరోపించారు. తాను బ్రతికున్నంత వరకూ జిల్లాను మార్చనివ్వబోనని చెప్పారు. కామారెడ్డి జిల్లాకు ప్రాణహిత చేవెళ్ల నీళ్ళు కావాలని రేవంత్ రెడ్డి కి విన్నవిస్తామన్నారు. కరువుకు కాంగ్రెస్ కు సంబంధం ఏంటని ప్రశ్నించారు. తన ఫోన్ ను కూడా ఐదేళ్లు ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. ప్రభుత్వాలు కూల గొట్టడంలో బీజేపీ నంబర్ వన్ అని విమర్శించారు షబ్బీర్ అలీ. వారి ఉనికి కోసమే బీజేపీ వాళ్లు కాంగ్రెస్ కూలి పోతుందని తప్పడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

## గల్లీలో ఎవరున్నా.. ఢిల్లీలో మోదీ ఉండాలి: ఈటల



హైదరాబాద్,మే,4 : గల్లీలో ఎవరున్నా, ఢిల్లీలో మోదీ ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని మల్కాజ్ గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. దేశంలో టెర్రరిస్టులకు, మిలిటెంట్లకు ప్రధాని సింహస్వప్నంగా మారారని, మన సైనికులకు అండగా నిలబడ్డారని తెలిపారు.. మోడీ ప్రధాని అయ్యాక, దేశవిదేశాలలో భారత కీర్తి ప్రతిష్టలు ఎంతగానో పెరిగాయన్నారు.రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో మన దేశ విద్యార్థులు చిక్కుకుంటే, యుద్ధాన్ని ఆపించి మరీ వారిని క్షేమంగా తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించిన ఘనత మోడీకి దక్కిందన్నారు. మోదీకి ఎందుకు ఓటు వేయాలో అభినం దన్ తల్లిని అడగండని ఈటల సవాల్ విసిరారు. మన నేవీ ఉద్యోగులకు పరాయి దేశంలో ఉరిశిక్ష పడితే ఆ దేశాల అధ్యక్షులతో మాట్లాడి, దానిని మన ప్రధాని రద్దు చేయించిన విషయాన్ని ఈటల గుర్తు చేశారు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన రోహిత్ వేముల తల్లి రాధిక

హైదరాబాద్,మే,4:
మరణించిన పిహెచ్‌డి స్కాలర్ రోహిత్ వేముల తల్లి రాధిక వేముల శనివారం ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డిని కలిశారు. తనకు న్యాయం జరిగేలా చూడాలని రోహిత్ తల్లి విజ్ఞప్తి చేశారు. 2016లో జరిగిన ఆత్మహత్యపై తెలంగాణ పోలీసులు గత నెలలో దాఖలు చేసి మూసివేత నివేదికపై న్యాయం చేయాలని కోరారు. అయితే, ఈ వార్త వెలువడిన తర్వాత, పోలీసుల దర్యాప్తుపై రోహిత్ కుటుంబం కొన్ని సందేహాలు వ్యక్తం చేసినందున దర్యాప్తు కొనసాగుతుందని తెలంగాణ పోలీసు డైరెక్టర్ జనరల్ రేవి గుప్తా తెలిపారు.



## బిఆర్ఎస్ ముమ్మాటికీ కుటుంబ పార్టీ

- బిజెపి మాత్రమే దేశం కోసం పనిచేసా పార్టీ
- మేధావులతో సదస్సులో మాజీ గవర్నర్ తమిళసై



2లో...

సంగారెడ్డి,మే4 :
కేవలం కుటుంబ సభ్యుల బాగు కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని.. దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజలను కుటుంబ సభ్యులుగా చూసుకునేది బీజేపీ మాత్రమే అని మాజీ గవర్నర్ తమిళ సై సౌందర్ రాజన్ అన్నారు. శనివారం సంగారెడ్డిలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేధావుల సదస్సుకు తమిళ సై హాజరై ప్రసంగించారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశానికి చేసింది ఏమీ లేదన్నారు. అస్సలు ఆయనకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు.

## గాడిద గుడ్డు పెట్టదు.. రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలు ఇవ్వడు

### బీజేపీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్



హైదరాబాద్,మే,4:
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాడిద గుడ్డు పట్టుకుని తిరుగుతున్నాడని, అసలు గాడిద గుడ్డు పెట్టదని అలాగే రేవంత్ రెడ్డి సర్కారు ఆరు గ్యారెంటీలు ఇవ్వదని బీజేపీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి అర్వింద్ ధర్మపురి అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బోధన్ నియోజకవర్గం నవీపేట్ మండలం జన్నేపల్లిలో, రెంజల్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ.. కలియుగ శ్రీ రాముడు నరేంద్ర మోడీ 500 సంవత్సరాల తర్వాత త్రేతాయుగపు రాముడిని అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ నిర్వహించాడని తెలిపారు.
కరోనా సమయంలో 140 కోట్ల భారతీయులకు 2 దోసుల వ్యాక్సిన్ ఇవ్వడమే కాకుండా 145 దేశాలకు వ్యాక్సిన్ సప్లై చేశారని కొనియాడారు. మోదీ నాయకత్వంలో భారత్ విశ్వ గురువు గా మా రిందని తెలిపారు. గత 5 సంవత్సరాలుగా పేదవారికి ఉచిత రేషన్ బియ్యం ఇస్తు న్నాడని, మహిళ సంఘాల మహిళలకు వేల కోట్ల ఋణాలు, 5%వడ్డీ రాయితీ మోదీ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 10 పైసల వడ్డీ కే ఋణాలు అందిస్తున్నామని తెలిపారు.

## ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం



- కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేశామా? అని ప్రజలు బాధపడుతున్నారు: హరీశ్ రావు
- ఐదు గ్యారెంటీలను అమలు చేశామన్న కాంగ్రెస్ మాటలు అబద్ధమని వ్యాఖ్య
- రైతులు, మహిళలు, పేదలు, యువత, నిరుద్యోగులను మోసం చేశారని విమర్శ

సిద్దిపేట, మే, 4 : కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేశామా? అని జనం బాధపడుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీల్లో ఐదింటిని అమలు చేశామని కాంగ్రెస్ చెబుతోందని... కానీ అది అబద్ధమే అన్నారు. గృహజ్యోతి కింద కేవలం 30 లక్షల మందికే అమలు చేశారన్నారు. రైతులు, మహిళలు, పేదలను, యువత, నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా కాంగ్రెస్ నిలబెట్టుకోలేదన్నారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. ఆసరా పెన్షన్లు పెంచుడు మాట ఏమో కానీ... కనీసం జనవరి నెలలో పెన్షన్లే ఇవ్వలేదన్నారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలు ఇస్తామని మోసం చేశారన్నారు

## మతం పేరుతో రాజకీయం చేసేవాళ్లను నమ్మొద్దు: కేటీఆర్



హైదరాబాద్,మే,4:
బీఆర్ఎస్ ప్రభుత్వంలో నేత కార్మికులకు ఉపాధి ఉండేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇప్పుడు నేతన్నలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ వల్ల తెలంగాణకు ఒక్క రూపాయి కూడా లాభం జరుగలేదని విమర్శించారు. పార్టీ నేతలు తుల ఉమ, సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ కలిసి సిరిసిల్ల పట్టణంలో కేటీఆర్ ఎన్నికల ప్రచారం చేశారు. కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. సిరిసిల్లలో బీజేపీ ఏం అభివృద్ధి చేసిందే చెప్పాలన్నారు.

మతం పేరుతో రాజకీయం చేసేవాళ్లను నమ్మొద్దని, వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఇంతకు ముందు బ్రిడ్జి కింద నీళ్లు ఉండేవని, కాంగ్రెస్ వచ్చింది నీళ్లు లేకుండా పోయాయని విమర్శించారు. కాళేశ్వరం, మిడ్‌మానేరు ప్రాజెక్టులను కట్టించింది కేసీఆరేనని గుర్తుచేశారు. అంతకు ముందు పట్టనంలోని రైతుబజార్‌లో ప్రచారం నిర్వహించారు.
రైతులు, వ్యాపారులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తాము కూర్చుని కూరగాయలు అమ్ముకునేలా షెడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించాలని రైతులు కోరారని చెప్పారు.

## ఢిల్లికి పిలిస్తే... భయపడతామా..?



### రేవంత్ రెడ్డికి నోటీసులపై భట్టి రియాక్షన్...!

కొత్తగూడెం,మే,4:
సీఎం రేవంత్ రెడ్డిపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చివేసి రిజర్వేషన్లు తొలగించే కుట్ర జరుగుతోందని, రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా చెప్పిన విషయాన్నే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని దీనిపై తప్పుడు కేసులు పెట్టి ఢిల్లీకి పిలిపిస్తారా? మీరు ఢిల్లీకి పిలిపిస్తే కాంగ్రెస్ నాయకత్వం భయపడుతుందనుకుంటే అది చాలా పొరపాటు అని హెచ్చరించారు. శనివారం కొత్తగూడెం కాంగ్రెస్ జనజాతర సభలో మాట్లాడిన భట్టి.. సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ నోటీసుల అంశంపై స్పందించారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికే ఎదురు నిలబడి తుపాకి గుళ్లకు గుండెలు అడ్డుచూపిన చరిత్ర కాంగ్రెస్ నాయకత్వానిదని.. మా ముఖ్యమంత్రిని మీరు ఆఫ్టాల్ ఢిల్లీకి పిలిపిస్తే భయపడుతుం దనుకోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల కోసం తప్పని సరిగా పోరాటం చేస్తుందన్నారు.

## నేడు రాష్ట్రానికి రాహుల్ గాంధీ ప్రియాంక రాక



మొదటి పేజీ తరువాయి.

అలాగే ఎన్నికలకు నాలుగురోజుల ముందు మరోసారి రాహుల్ తెలంగాణకు రానున్నారు. ఈనెల 9న రాహుల్ మరోసారి తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. 9వ తేదీన సరూర్ నగర్ స్టేడియంలో కాంగ్రెస్ బహిరంగ సభలో రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగిస్తారు. మరోవైపు ప్రియాంక గాంధీ కూడా తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించ నున్నారు. అయితే ప్రియాంక ప్రచార షెడ్యూల్‌లో పలు మార్పులుచోటు చేసుకుంది. 6న సాయంత్రంప్రియాంక గాంధీ హైదరాబాద్‌కు రానున్నారు. 7న ఉదయం 11గంటలకు కామారెడ్డి సభలో పాల్గొంటారు. సాయంత్రం కూకట్‌పల్లిలో కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తారు. అలాగే 8న భువనగిరి లేదా వరంగల్‌లో నిర్వహించే సభలో ప్రియాంక పాల్గొని ప్రసంగిస్తారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు సికింద్రాబాద్‌లో రోడ్ షోలో ప్రియాంక గాంధీ పాల్గొననున్నారు.

## తెలంగాణపై బీజేపీ స్పెషల్ ఫోకస్



మొదటి పేజీ తరువాయి.

అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 5 గంటలకు నిజామాబాద్‌కు చేరుకుంటారు. 5:10 నుంచి 5:50 వరకు గిరిరాజ్ కాలేజీలో నిర్వహించనున్న సభలో ఆయన పాల్గొంటారు. సభ అనంతరం సాయంత్రం 6:30 గంటలకు షా బేగంపేటకు చేరుకుంటారు. సాయంత్రం 6:50 నుంచి 7:35 వరకు పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే సభలో షా పాల్గొంటారు. ఈ సభ అనంతరం సాయంత్రం 7:55 గంటలకు బేగంపేట నుంచి పశ్చిమబెంగాల్‌కు తిరుగు పయనమవుతారు.

## గాగిల్లాపూర్ లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి :

బెజ్జంకి మండలంలోని గాగిలాపూర్ గ్రామంలో కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. శనివారం ఉదయం వేళ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ హమాలీ కూలీలకు చెంతకు చేరి చేతి గుర్తుకు వేయాలని ఓటు వేయాలని అభ్యర్థించినారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పులి కృష్ణ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎర్రల రాజు గ్రామ శాఖ అధ్యక్షుడు పైడిపల్లి శంకర్ చింతలపల్లి కొండల్ రెడ్డి అన్నాడి శ్రీధర్ రెడ్డి బండి పెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి గూటికి టిఆర్ఎస్ మాజీ సర్పంచ్



తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి

బెజ్జంకి మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ గన్నమనేని అనిత బాల సుధీర్ రావు బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఆయన శనివారం బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ సమక్షంలో బిజెపిలో చేరారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ , బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు రాచకొండ శ్రీధర్ రావు, కిసాన్ మోర్చా బెజ్జంకి మండల ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి నరసింహారెడ్డి , నాగరాజు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్రలు

- ఇది నిజం కాదని బిజెపి నేతలు చెప్పడం లేదు
- ఆర్ఎస్ఎస్ విధానాలు అమలు చేసే యత్నం
- రుణమాఫీ చేసి తీరుతాం..హరీష్ రెడీగా ఉండు
- కరెంట్ కోతలపై కెసిఆర్ విమర్శలు అర్ధరహితం
- 7లక్షలకోట్లు అప్పు చేసి పెట్టిన ఘనుడు కెసిఆర్
- భద్రాద్రి కొత్తగూడెం సభలో సిఎం రేవంత్ వెల్లడి



మొదటి పేజీ తరువాయి

రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు. కేసీఆర్ వైఖరిని ఖమ్మం జిల్లా ప్రజలు ముందే పసిగట్టారు. అందుకే 2014, 2019, 2023లో భారాసను దూరం పెట్టారు. ఇక్కడి ప్రజలు చైతన్యవంతులు.. ముందుచూపు ఎక్కువ. పదేళ్ల పాటు తెలంగాణకు ద్రోహం చేసింది భాజపానే. ఈ పదేళ్లలో రాష్ట్రానికి ఒక్కటైనా ఇచ్చారా? రాజ్యాంగాన్ని మారుస్తామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శే చెప్పారు. రాజ్యాం గాన్ని, రిజర్వేషన్లను కాపాడుకునేందకు కాంగ్రెస్‌ను గెలిపించాల న్నారు. తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిన కాషాయ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం. రూ. 7లక్షల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని కేసీఆర్ మాకు అప్పగించారు. భట్టి విక్రమార్క గట్టి వ్యక్తి కాబట్టి నిధులు సర్దుతున్నారు. అన్ని వర్గాల ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నాం‘ అని రేవంత్‌రెడ్డి తెలిపారు. పదేళ్లుగా మోడీ తెలంగాణకు చేసిందేమీ లేదని..రేపు మరేదో చేస్తారన్న ఆశా లేదని ప్రధాని మోదీపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లను రద్దచేయడమే లక్ష్యంగా బిజెపి పనిచేస్తోందని అన్నారు. అందుకే కులగణన, జనాభా లెక్కల సేకరణ గత పదేళ్లుగా చేపట్టలేదని రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఎజెండా మేరకు ముందుకు సాగుతోందని సిఎం విమర్శలు చేశారు. కిషన్ రెడ్డి మంత్రిగా ఉండి తెలంగాణకు ఏం తెచ్చారని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు, వరంగల్ రైల్వే కోచ్ ఏం చేశారని నిలదీశారు. పదేళ్లు ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి రావాలని 400 సీట్లు కావాలని అడుగుతున్నారని చెప్పారు. ఆ 400 సీట్లు రాజ్యాంగాన్ని మార్చడం కోసమే అడుగుతున్నారని ఆరోపించారు. గాంధీ కుటుంబానికి పదవులపై వ్యామోహం లేదని చెప్పారు.


రాహుల్ గాంధీ ప్రధాని అయితే కానీ రిజర్వేషన్లు రద్దు కావని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పెంచడమే కాకుండా బలహీనవర్గాల కులగణన కాంగ్రెస్ చేస్తుందని చెప్పారు. రిజర్వేషన్లే ప్రధాన అంశంగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సింగరేణినీ కాపడుతాం.. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళనివ్వం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మూసివేసిన, కాలం చెల్లిన ధర్మల్ పవర్ స్టేషన్‌లను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ఫాం హౌస్‌కి వెళ్లి వచ్చిన కేసీఆర్ పదేళ్లు మొద్దు నిద్ర పోయారన్నారు.

సింగరేణి నీకాపడుతాం.. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళనివ్వం రెప్పపాటు కూడా కరెంట్ పోకుండా ఇస్తున్నామన్నారు. కొత్తగూడెం స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ తెరిపిస్తామన్నారు. రిజర్వేషన్ తొలగించడానికి బీజేపీ చేసిన ప్రయత్నం గురించే సీఎం రేవంత్ చెప్పారన్నారు. రేవంత్ రెడ్డి పై తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కేసుల పేరుతో ఆఫ్టాల్ మీరుఢిల్లీకి పిలిపిస్తే మేము భయపడతామా?అన్నారు. తప్పుడు ఆరోపణలు ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు.కార్యక్రమంలో, మంత్రులు తుమ్మల, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఎంపి అభ్యర్థులు రఘురామిరెడ్డి, నాయక్‌లు కూడా పాల్గొన్నారు.

## మానస దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం

గన్నేరువరం మండలంలోని ఖాసింపేట మానస దేవి ఆలయంలో శనివారం ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు సతీమణి రేఖ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిత్యాన్నదానానికి రూ 5000 విరాళంగా అందజేశారు.అనంతరం ఖాసింపేట గ్రామ కార్యకర్తలతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ సంక్షేమం కోసం కృషిచేస్తుందన్నారు.కొత్తగా ఏర్పాటైన గన్నేరువరం మండలాన్ని ఆదర్శ మండలంగా చేస్తామని హామీ ఇచ్చారు. తన వెంట గ్రామ శాఖ అధ్యక్షులు బొజ్జ తిరుపతి,బద్దం సంపత్ రెడ్డి ,సంధవేణి ఐలయ్య , కర్నే చంద్రయ్య,ఆకేన వైకుంఠం, కూన అనిల్ , కల్లపెల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ**

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం

గన్నేరువరం మండల కేంద్రంలో శనివారం టీపీసీసీ మానకొండూర్ నియోజకవర్గ సమన్వయకర్త మల్యాల సుజిత్ కుమార్ అధ్యక్షతన గన్నేరువరం,బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల్లోనీ కాంగ్రెస్ పార్టీ బూత్ అధ్యక్షుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రతి బూత్ అధ్యక్షులు చాలా కష్టపడి పనిచేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మీరు చాలా కష్టపడి పని చేయాలని కోరారు.ప్రతి బూత్ అధ్యక్షులు ప్రతి ఇంటికీ వెళ్లి ఆరు గ్యారంటీలను వివరించాలన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే ఎక్కువ మెజారిటీ రావాలన్నారు.ప్రతి బూత్ లో మెజారిటీ రావడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు ఈ వారంరోజులు ప్రతి బూత్ అధ్యక్షులు కష్టపడి పనిచేసి మన అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుగారిని గెలిపించాలనీ కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ లింగాల మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ ఒగ్గు దమోదర్, జువ్వాడి మన్మోహన్ రావు, కొమ్మెర రవీందర్ రెడ్డి, మస్కు ఉపేందర్ రెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, చిటుకురి అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్, బిజెపి పార్టీలను నమ్మి ప్రజలు ఆగం కావద్దు

- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలలో అర గ్యారెంటీ కూడా అమలు చేయలేదు.
- కాంగ్రెస్లో రెండేళ్లకు ఒకరు సీఎం అవుతారు
- ఉత్త మాటలు విద్య హామీలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే...
- గోపాల్ రావు పేట గ్రామంలో వినోద్ కుమార్ రోడ్డు షో

తెలంగాణ క్యాపిటల్, రామడుగు

కాంగ్రెస్ ,బిజెపి పార్టీలను నమ్మి మరల ప్రజలు ఆగం కావద్దని బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా రామడుగు మండలంలోని గోపాల్ రావు పేట గ్రామంలో ఏర్పాటు చేసిన రోడ్డు షోలో ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు ఇస్తామని ఉత్తమాటలు. ఉద్దెరహామీలు ఇచ్చిన కాంగ్రెస్ ను నమ్మి ఇప్పటికే ప్రజలు మోసపోయి గోసపడుతున్నారని... మళ్ళీ ఇప్పుడు బీజేపీ మాటలు నమ్మి మరో సారి ప్రజలు మోసపోతే ఇక్కడ చోటే భాయ్ రేవంత్ రెడ్డి.ఢిల్లీలో బడే భాయ్ నరేంద్రమోదీ కలిసి హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతం చేసేందుకు కుట్రలు చేస్తారని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.చొప్పదండి నియోజకవర్గములోని రామడుగు మండలం గోపాల్ రావుపేట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తో రోడ్ షో లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ నదుల అనుసంధానం పేరుతో బీజేపీ కేంద్ర ప్రభుత్వం కొత్త నాటకానికి తెరలేపిందని, గోదావరి నీళ్లను కృష్ణ నది మీదుగా కావేరి నదిలో కలిపి తమిళనాడు కు తరలించే కుట్రలు చేస్తుందని అన్నారు. తెలంగాణ లోని గోదావరి నీళ్లను ఎత్తుకుపోవడానికి ఏమన్నా నరేంద్రమోదీ సొమ్ము కాదని అన్నారు. గోదావరి నీళ్లను తమిళనాడు కు పట్టుకుపోవడానికి బీజేపీ కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, గోదావరి నీళ్లు తమిళనాడు కు పోతే తెలంగాణ ఎడారి అవుతుందని, నీళ్లను కాపాడుకోవడానికి పార్లమెంట్ లో ప్రశ్నించే గళం కావాలంటే బీఆర్ఎస్ అభ్యర్థినైనా నన్ను గెలిపించాలని ప్రజలను కోరారు.

తెలంగాణ లోని 33 జిల్లాల్లో ప్రతి జిల్లాకు నవోదయ పాఠశాల ఉండాలి, కానీ తొమ్మిది పూర్వపు జిల్లాల్లోనే ఉన్నాయని..ఇంకా 23 నవోదయ పాఠశాలలు ఏర్పాటు కాలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్నా కూడా ఒక్క నవోదయ పాఠశాల తేలేక పోయారని అన్నారు. బీజేపీ పదేళ్ల కేంద్ర ప్రభుత్వ పాలనలో తెలంగాణ కు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు.2014నుంచి 2019 వరకు నేను ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్ కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ, కొత్తపల్లి-మనోహరబాద్ రైల్వే లైన్, కరీంనగర్ లో 50



కోట్లతో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మాణం చేయించడం జరుగుతుందని పేర్కొన్నారు. జాతీయ రహదారులు కూడా తీసుకువచ్చానని పేర్కొన్నారు.

ఉప్పల్ దగ్గర రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఐదేల్లలో ఎంపీ గా ఉండి బండి సంజయ్ పూర్తి చేయించలేకపోయారని విమర్శించారు. ఐదేళ్లుగా ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఒక్క గుడి తేలేదు..ఒక్క బడి కూడా తేలేదని విమర్శించారు.

రాబోయే తరాలు బాగుండాలి.పిల్లల భవిష్యత్ కోసం కేసీఆర్ ఆలోచన చేసి 33 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.

వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి నూటయాభై రోజులు అవుతున్న కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అర గ్యారెంటీ కూడా అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండేళ్లకు ఒక్క సీఎం మారుతడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ రద్దయ్యేది తెలీదు...ఎప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడేది తెలువదని అన్నారు. వినొదన్న గెలిస్తేనే పార్లమెంట్ లో ప్రశ్నిస్తారు.మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్బీజేపీ దొంగ మాటలు...

కాంగ్రెస్ గారడీ మాయలో పడి ప్రజలు మోసపోవద్దని ప్రజలు మళ్లీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో లబ్ది పొందటానికి ప్రజలను మోసం చేసిందని పేర్కొన్నారు.కరీంనగర్ ఎంపీగా ప్రజలు ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపిస్తే జోడెద్దుల్లాగా పని చేస్తామని అన్నారు.పదేళ్ళలో కేసీఆర్ ముఖ్యమంత్రి గా తెలంగాణ రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి చేశారని ,మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, వీర్ల వెంకటేశ్వర రావు జడ్పీటీసి మారుకొండ లక్ష్మీ కిష్టారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి,నాగి శేఖర్, మామిడి తిరుపతి, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్, మణెమ్మ మల్లేశం, రమణారెడ్డి, మురళి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ముమ్మాటికీ కుటుంబ పార్టీ

### బిజెపి మాత్రమే దేశం కోసం పనిచేసా పార్టీ మేధావులతో సదస్సులో మాజీ గవర్నర్ తమిళసై

**మొదటి పేజీ తరువాయి**



70 సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలోఉన్నా అభివృద్ధి శూన్యమని విమర్శించారు. అభివృద్ధి కేవలం మోదీతోనే సాధ్యమని.. అందుకే దేశ ప్రజలు మోదీని కోరుకుం టున్నారని చెప్పారు. ఎన్నికల్లో పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే అని... బీఆర్ఎస్‌తో అస్సలు కాదన్నారు. ఏ పార్టీకి ఓటు వేసిన గెలిచేది మాత్రం మోదీనే అని తమిళ సై ధీమా వ్యక్తం చేశారు. ‘చాలా మంది మీరు గవర్నర్ పదవికి ఎందుకు వదిలేశారు అడిగిన వారికి ఒక్కటే చెపుతున్న ... ప్రజలతో ఉండటానికి ప్రజల కోసం పని చేయడానికి, ప్రత్యక్షంగా ప్రజలతో ఉండాలని అంతేకాక తెలంగాణ ప్రజలు అందరి నన్ను సోదరిగా స్వీకరించారు. ఆ ప్రేమ కోసం గవర్నర్ పదవిని కూడా వదిలేశా‘ అని తమిళ సై సౌందర్ రాజన్ వివరించారు.

## వెలిచాల రాజేందర్ రావును ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించండి

### ఇల్లంతకుంట ఎంపీపీ వెంకటరమణ రెడ్డి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట.**

కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగారాజేందర్ రావును గెలిపించి నియోజికవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని ఇల్లంతకుంట ఎంపీపీ వెంకటరమణారెడ్డి అన్నారు .పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఇల్లంతకుంట మండలంలోని రేపాక గ్రామంలో ఎంపీపీ వుట్కూరి వెంకటరమణారెడ్డి ఉపాధిహామీ కూలీల దగ్గరికి వెళ్లి వారి యోగ క్షేమాలు తెలుసుకొని.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న తీరుతెన్నులు తెలియజేస్తూ దేశంలో కాంగ్రెస్ గెలిస్తే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని పాంచ్ న్యాయ్ లను అమలుపరచడమే కాకుండా తెలంగాణకు ప్రత్యేక మేనిఫెస్టో ఇచ్చారని అన్నారు. చేతి గుర్తుకు ఓటేసి వెలిశాల రాజేందర్ రావు ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దయాసాగర్, ఎంపీటీసీ క్యాత సుమలత మల్లేశం, మూడపెల్లి చందు, గన్నేరువరం శ్రీను, వార్డు మెంబర్లు కమల్ల శ్రీనివాస్, కిష్టారెడ్డి, ఎల్లవ్వ, గూడ బాబు ,యాదగిరి,నందిరెడ్డి , సంతోష్ కుమార్ , రామలింగారెడ్డి ,వినయ్ రెడ్డి, రొండ్ల శ్రీను, రేపాక కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గన్నేరువరంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రారంభం

తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గన్నేరువరం

గన్నేరువరం మండల కేంద్రంతో గునుకుల కొండాపూర్, జంగపల్లి తదితర గ్రామాలలో శనివారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నరు. మండలంలోని దివ్యంగులు,85 సంవత్సరాలు దాటిన వృద్ధుల కోసం ఇంటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల నుంచి ఈ అవకాశం కల్పించారు. ఈ నెల 6వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయవచ్చు. గునుకుల కొండాపూర్ గ్రామంలో దివ్యంగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు. పోలింగ్ అధికారి శ్రీనివాస్, అసిస్టెంట్ పోలింగ్ అధికారి రవీందర్ రెడ్డి, మైక్రో అబ్జర్వర్ నాగేంద్ర, భూమయ్య సిబ్బంది పాల్గొన్నారు



## సంపాదకీయం


ఆదివారం, మే 5, 2024

# మారిన మోడీ ప్రచారం

మాట మారింది.. తీరు మారింది. అభివృద్ధి మంత్రం పక్కకు పోయింది. హిందూత్వ ఏజెండా ముందుకు వచ్చింది. మతం మళ్లీ ఆయుధమైంది. పాక్ పేరు మళ్లీ వినిపిస్తోంది. ఏంటి ఇదంతా అనుకుంటున్నారా.. ? ప్రధాని నరేంద్రమోడీ ప్రచారాన్ని అబ్జర్వ్ చేస్తే కనిపించిన విషయాలు. ఇంతకీ మోడీ ప్రచారం ఎలా మొదలైంది.. ? ఇప్పుడు ఎలా కొనసాగుతుంది? 400 సీట్లు.. ఎన్డీఏ కూటమికి ప్రధాని మోడీ ఇచ్చిన టార్గెట్ ఇది. ఈ టార్గెట్‌ను రీచ్ అయ్యేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకున్నారు. దీనికి తగ్గట్టుగానే మోడీ ప్రచారం మొదలుపెట్టారు. తమ విజన్ 2047 అని.. దేశంలో అభివృద్ధికి రూట్ మ్యాప్ వేస్తున్నామని ప్రచారం చేశారు. ఇంతలో ఫస్ట్, సెకండ్ ఫేజ్ ఓటింగ్ ముగిసింది. కానీ ఆ తర్వాత ఆయన రూట్ మార్చారు. సడెన్‌గా మళ్లీ ముస్లిం రాగం ఎత్తుకున్నారు. విద్వేష పూరిత వ్యాఖ్యలు మొదలు పెట్టారు.ఎందుకు ఒక్కసారిగా మోడీ ప్రచార శైలి మారింది? ఉన్నట్టుండి ఎందుకు విద్వేష పూరిత వ్యాఖ్యలు చేస్తున్నారు.. ? మత ప్రాతిపదికన ఎందుకు ప్రచారం చేస్తున్నారు? ఇదే ఇప్పుడు బిగ్ క్వశ్చన్.. ఎప్పుడైతే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మాట్లాడిన మాటలు వైరల్ అయ్యాయో.. అప్పటి నుంచి మోడీ తన ప్రచార స్టైల్‌ను మార్చేశారు. చొరబాటుదారులు, మంగసూత్రాలు లాక్కుంటారు అనే పదాలను తన స్పీచ్‌లో వాడటం మొదలు పెట్టారు. అప్పుడెప్పుడో 18 ఏళ్ల నాటి వీడియో సడెన్‌గా బయటకు రావడం.. దానిపై మోడీ రియాక్ట్ అవ్వడం.. నిజంగా కొంచెం అనుమానస్పదంగానే ఉంది.ఫస్ట్ ఫేజ్ ఓటింగ్ ముగిసన తర్వాత ఆయన టోన్ మార్చారు. నిజం చెప్పాలంటే మోడీ ప్రచారంలో రామమందిర ప్రాణప్రతిష్ఠ రానురాను తగ్గిపోయింది. గత ఎన్నికల్లో చౌకీదార్ అని చెప్పుకున్నారు మోడీ.. కానీ ఈసారి వచ్చేసరికి మోడీకి గ్యారెంటీ అన్నారు. కానీ దానిని కూడా ఇప్పుడు తక్కువగా వాడుతున్నారు. ఆయన క్యాంపెయిన్‌ను అబ్జర్వ్ చేస్తే ప్రచారం మొత్తం రిజర్వేషన్లు, కాంగ్రెస్‌పై విమర్శలపైనే ఫోకస్ చేస్తున్నట్టు కనిపిస్తోంది.తన ప్రచారంలో పాకిస్థాన్‌ను కూడా ఇన్‌క్లూడ్ చేశారు మోడీ.. పాక్ మాజీ మంత్రి చౌదరి ఫవాద్ హుస్సేన్ రాహుల్ గాంధీపై ప్రశంసలు కురిపించిన విషయాన్ని గుర్తు చేశారు. యువరాజును ప్రధానిని చేయాలని పాకిస్థాన్ తహతహలాడుతోందంటూ మరోసారి సెంటిమెంట్‌ను రగిల్చే ప్రయత్నం చేశారు. దేశంలో కాంగ్రెస్ బలహీనంగా తయారవుతోంది. ఇక్కడ కాంగ్రెస్ చనిపోతుంటే అక్కడ పాకిస్థాన్ ఏడుస్తోంది. కాంగ్రెస్ కోసం పాకిస్థానీయులు ప్రార్థనలు చేస్తున్నారంటూ తనదైన స్టైల్‌లో విమర్శలు చేశారు మోడీ.. అంతేకాదు ప్రధాని మోడీ ప్రసంగంలో ఈ మధ్య ఎక్కువగా వినిపించే పదం కాంగ్రెస్ మేనిఫెస్టో.. ఇలా విని విని.. అసలు ఇప్పటి వరకు కాంగ్రెస్ మేనిఫెస్టోను చూడని వారు కూడా చూసేలా చేస్తున్నారు మోడీ.. సో.. ఇన్‌డైరెక్ట్‌గా ఈ మేనిఫెస్టోకు మోడీ ప్రచారం చేస్తున్నట్టు కనిపిస్తుంది.మొత్తంగా చూస్తే మోడీ పదేళ్ల పాలనలో చేసిన విజయాలన్ని పక్కకు వెళ్లిపోయాయి. పాకిస్థాన్‌పై సర్జికల్ దాడులు, కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు, త్రిపుల్ తలాఖ్ రద్దు.. అయోధ్యలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ, జన్‌ధన్ యోజన, 80 కోట్లమందికి ఉచిత ఆహార ధాన్యాలు.. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలవడం.. వంటి అంశాలపై బీజేపీ నేతలు చాలా అంటే చాలా తక్కువగా మాట్లాడుతున్నారు. దీనికి బదులు కాంగ్రెస్ చేస్తున్న రిజర్వేషన్ ప్రచారాన్ని తిప్పి కొట్టడానికే ఎక్కువ టైమ్ కేటాయిస్తున్నారు. దీనికి బెస్ట్ ఎగ్జాంపుల్ నిన్న మోడీ మాట్లాడిన మాటలు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని.. రిజర్వేషన్లు ఉండవని కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టడమే మోడీ పనిగా పెట్టుకున్నారు. మోడీ తీరు చూస్తుంటే ప్రజల మెదళ్లలో కాంగ్రెస్ రిజర్వేషన్ అనుమానాలను నాటడంలో కాంగ్రెస్ సక్సెస్ అయినట్టే కనిపిస్తోంది. వీటితో పాటు.. మొదటి రెండు ఫేజ్‌లలో బీజేపీకి తక్కువ ఓటింగ్ పడినట్టు కనిపిస్తోంది. ఈ రిపోర్ట్‌ల ఆధారంగానే మోడీ తన ప్రచారశైలిని మార్చారన్న ప్రచారం కూడా ఉంది. కానీ ఏది ఏమైనా ప్రస్తుతం మోడీ నుంచి ప్రస్తుతం వినిపిస్తున్న కాంగ్రెస్ పదం.. బీజేపీకి మంచి చేస్తుందా? ముంచుతుందా? అనేది జూన్ 4న తేలనుంది.

# జెడ్పీటీసీ మౌనం ఏ దరికో?

## - ఏమాత్రం పట్టించుకోని బీఆర్ఎస్ నేతలు!






**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి:** బీఆర్ఎస్ ను వీడేది లేదు. కాంగ్రెస్ లో చేరేది లేదు. బీజేపీ పట్ల మోజు చంపుకోలేను. అన్న చందగా ఉంది బెజ్జంకి జెడ్పీటీసీ కనగండ్ల కవిత తిరుపతి ల తీరు. తన అనుచరులు,పార్టీ కార్యకర్తలు గుంపు గుత్తగా కాంగ్రెస్ లో చేరుతున్నా వారు నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తున్నారు. పైకి మాత్రం ఏ పార్టీలో చేరేది లేదంటూ పత్రికా ప్రకటనల కే పరిమిత మయ్యారు. జెడ్పీటీసీ కవిత తిరుపతి సైలెంట్ మోడ్ లో ఉన్నారంటూ తెలంగాణా క్యాపిటల్ న్యూస్ లో బలమయిన సమాచారంతో ఓ వార్త ప్రచూరించింది. ఈ వార్త పై తూ తూ మంత్రాంగ ఖండనలు మాత్రం ఇస్తూ అసలు గుట్టు విప్పడం లేదు. బీఅర్ఎస్ అగ్ర నేతలు సైతం పట్టించుకోక పోవటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఓ వైపు కాంగ్రెస్ లో చేరేది లేదంటూనే మంత్రి పొన్నం ప్రభాకర్ తో మంత్రాంగాన్ని నడిపిస్తున్నారు. అయితే స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు జెడ్పీటీసీ రాకను బాహాటంగానే వ్యతిరేకిస్తున్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ లో ఇటీవలే చేరిన స్థానిక బలమయిన నేతతో కాంగ్రెస్ లో చేరేందుకు అటు గట్టి ప్రయత్నం చేస్తున్నట్లు గుసగుసలు రాజకీయా వర్గాలలో వినిపిస్తున్నాయి. అంతేకాకుండా గుట్టు చప్పుడు కాకుండా కమలం నేతలతో కూడా సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఈ మేరకు జిల్లా స్థాయి బేజీపీ నేతలతో రహస్య మంతనాలు కూడా జరిపినట్లు విశ్వసనీయసమాచారం. పైకి మాత్రం మతతత్వ పార్టీలో చేరేది లేదంటూ జెడ్పీటీసీ బీరాలు పలుకుతున్నారని వారి సహచరులే విమర్శిస్తున్నారు. పత్రికలలో వచ్చిన వార్తల పైనే ఖండనలు చేస్తూనే , రాజకీయంగా ఎటు వైపు ఉండాలనే నిర్ణయం పై జెడ్పీటీసీ కవిత తిరుపతి వూగిసలాట ధోరణిలో ఉన్నారు అనేది స్పష్టంగా కనిపిస్తుంది. జెడ్పీటీసీ తీరు పై పలువురు పలు వ్యాఖ్యానాలు చేస్తున్నారు. అయితే కొంత మంది బీజేపీ నాయకులు 2026 లో డి లిమిటేషన్ అవుద్దని త్వరలో మహిళా రిజర్వేషన్ ఆధారంగా రానున్న రోజుల్లో మహిళా నియోజిక వర్గాలు ఏర్పడు తయాని మీ లాంటి సర్పంచ్ గా జెడ్పిటిసి గా ఎన్నికైన వారికి రానున్న రోజుల్లో ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తామని తెలిపినట్లు సమాచారం. మానకొండూర్ నియోజిక వర్గంలో బీజేపీ లో ఉన్న నాయకులు వసల బాట పట్టడం చాలా మంది సర్పంచ్ లు, ఎంపీటీసీ లు యువకులు బీజేపీ కి ఆకశీర్షితులు అయ్యి బిజెపి లో చేరడం ఈ మధ్య కాలంలో ఎక్కువగా చూస్తున్నాం. కొందరు సీనియర్ నాయకులు బిజెపి మతతత్వ పార్టీ కాదని బొడిగె శోభ, ఈటల రాజేందర్ లాంటి వారు చేరారని మీరు కూడా చేరితే మంచి భవిషత్తు ఉంటాదని తెలిపినట్టు సమాచారం. ఆ గట్టు కాకుండా ఈ గట్టు కాకుండా త్వరలోనే ఏదో ఓ గట్టు తేల్చుకోవాలని సన్నిహితులు సలహా ఇస్తున్నారు.

# అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పని చేస్తాం

## - టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వంచ శ్రీనివాస్ రెడ్డి





**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి** తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న ఆ నిర్ణయానికి అనుగుణంగా తాము పనిచేస్తామని కరీంనగర్ పార్లమెంటరీ పార్టీ టిడిపి ఇన్చార్జ్ వంచ శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయన బెజ్జంకిలో శనివారం మానకొండూర్ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ , పార్లమెంటు ఎన్నికలలో తమ పార్టీ మద్దతు ఇంకా ఎవరికి ఇచ్చేది నిర్ణయం కాలేదని, ఆ నిర్ణయానికి తాము కట్టుబడి ఉంటామని తెలిపారు. తాము ఎన్డీఏలో భాగస్వామ్యం గా ఉన్నామని అధిష్టానం నుండి నిర్ణయం రాగానే ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటామని తెలిపారు. కార్యకర్తల మనోభావాలను తెలుసుకొని అధిష్టానానికి పంపగలమన్నారు. ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆరు మండలాల అధ్యక్ష కార్యదర్శులతో పాటు పలువురు నాయకులు పాల్గొనడం జరిగిందని, గత అసెంబ్లీ ఎన్నికల్లో గాని, ఇప్పుడు గాని తాము పోటీ చేయటం లేదని పార్టీ కార్యకర్తలకు మనోధైర్యాన్నింపడానికే ఈ సమావేశాన్ని నిర్వహించామని, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం తెలిపారు. మానకొండూరు నియోజకవర్గం లో టిడిపి బలోపేతంగా ఉందని నాయకత్వ లోపం మాత్రం ఉందని త్వరలోనే అది సమస్య పోగలదని ఆయన తెలిపారు. వారితో పాటుగా మానకొండూర్ నియోజక వర్గ ఇంఛార్జి ఎడ్ల వెంకటయ్య, బెజ్జంకి మండల అద్యక్షులు కొమ్మెర నరేందర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.



# లక్ష 20 వేల సోలార్ లైట్ల వితరణ

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట:** ఇల్లంతకుంట మండలం వెల్జిపురం గ్రామానికి రిన్యూ సోలార్ కంపెనీ లక్ష 20 వేల విలువైన సోలార్ లైట్ల వితరణ చేయడం జరిగినది. ఈ కంపెనీ వివరాలు ఇలా ఉన్నాయి . వెల్జిపురం గ్రామ మాజీ సర్పంచ్ ఉడుతల వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం తమ గ్రామ పరిధిలో రి న్యూ సోలార్ కంపెనీ ఉన్నట్టు తెలిపారు . కంపెనీ యజమానిని తమ గ్రామంలో 6 సోలార్ లైట్లు ఇన్స్టాల్ చేయాల్సిందిగా కోరగా స్పందించి కంపెనీ అడ్మినిస్ట్రేటర్ కిషోర్ కారవ్ గ్రామంలో ఆరు సోలార్ లైట్లు తమ కంపెనీ సిబ్బందితో నిర్మింప చేసినట్టు తెలిపారు. గ్రామంలో ఎస్సీ కాలనీలో ఒకటి మసీదు వద్ద ఒకటి అంబేద్కర్ వద్ద ఒకటి పోచమ్మ వద్ద ఒకటి మరో రెండు గ్రామ వీధులలో నిర్మింపజేసినట్టు తెలిపారు వీటి విలువ 1,20,000 వరకు ఉంటుందని మాజీ సర్పంచ్ ఉడుతల వెంకటేశం తెలిపారు. ఇన్స్టాలేషన్ కార్యక్రమంలో కంపెనీ సిబ్బందితోపాటు గ్రామ కార్యదర్శి బాలరాజు గ్రామపుర ప్రముఖులు పాల్గొన్నారు.

గ్రామంలో సోలార్ కంపెనీ వారు సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం పట్ల గ్రామ ప్రజలు కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# రేవంత్ ప్రచారంతో హైకమాండ్ ఫిదా

**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల వేళ.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కాంగ్రెస్ అధిష్టానం ప్రశంసలు కురిపిస్తోంది. లోక్‌సభ ఎన్నికలో ప్రచారంలో రేవంత్ లేవనెత్తుతున్న అంశాలు అధికార బీజేపీని ఇరుకున పెడుతున్నాయి. ఓటర్లను ఆలోచింపజేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ గ్రాఫ్ తెలంగాణతోపాటు సౌత్, నార్త్ ఇండియాలో ప్రభావం చూసుతోంది. దీంతో రేవంత్ క్యాంపెయిన్‌కు కాంగ్రెస్ అధిష్టానం ఫిదా అవుతోందిరేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా లేవనెత్తుతున్న కొన్ని అంశాలు సంచలనం అవుతున్నాయి. వాటినే హైలేట్ చేస్తున్నారు. ఇవి బీజేపీకి ఇబ్బందిగా మారతున్నాయి. అలాంటి వాటిలో రిజర్వేషన్ల రద్దు అంశం ఒకటి. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దవుతాయన్న అంశాన్ని రేవంత్ బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఇందుకు ఆధారాలను కూడా చూపుతున్నారు. బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ వందేళ్ల ఎజెండా రిజర్వేషన్ల రద్దు అని ప్రచారం చేస్తున్నారుఇక రిజర్వేషన్లను బీజేపీ రద్దు చేస్తుందనడానికి మరో కారణం కూడా హైలేట్ అవుతోంది. ఇందులో బీజేపీ నినాదమే రేవంత్‌కు ఆయుధంగా మారింది. బీజేపీ చార్ సౌ పార్ నినాదం అందుకే అని రేవంత్ విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. తక్కువ మెజారిటీ వస్తే రిజర్వేషన్ల రద్దుకు ఆటంకం కలుగుతుందని 400 సీట్లు అడుగుతున్నారని ఆరోపిస్తున్నారు.

# 3వ విడత కోసం ముమ్మర ఏర్పాట్లు



**న్యూఢిల్లీ:** మూడో పోలింగ్ కోసం ఏర్పాటు చకచకా సాగుతున్నాయి. మంగళవారం 13 రాష్ట్రాల్లో 94 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ దశలో ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, అస్సాం, గుజరాత్, పశ్చిమ బెంగాల్ సహా మొత్తం 13 రాష్ట్రాలున్నాయి. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే, కాంగ్రెస్ నేతృత్వంలోని ఎ.ఔ.ఆ.ఎ.ం కూటమి మధ్య ప్రత్యక్ష పోటీ నెలకొంది. ఈ దశలో ఈ రెండు కూటములతో పాటు కాంగ్రెస్, బీజేపీ సీనియర్ నేతలు తమ సొంత నియోజకవర్గాల్లో అగ్నిపరీక్ష ఎదుర్కొంటున్నారు. ఇదొక్కటే కాదు, దేశంలోని అనేక రాజకీయ కుటుంబాలు సైతం ఈ దశలో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ భార్య డింపుల్ యాదవ్ సహా ములాయం కుటుంబానికి చెందిన ముగ్గురు మూడో దశలో ఎన్నికలు ఎదుర్కొంటున్నారు. మహారాష్ట్రలో శరద్ పవార్ కుటుంబం సైతం తమ రాజకీయ సత్తాను చాటుకోవాల్సి ఉంటుంది. మోడీ ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న జ్యోతిరాదిత్య సింధియా, డా. మన్సుఖ్ మాండవియా, విజయ్ రూపాలా, ఎస్పీ సింగ్ బఘేల్‌తో పాటు బీజేపీ మాజీ అధ్యక్షుడు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సైతం మూడో దశలో ఎన్నికలు ఎదుర్కొంటున్నారు. బీజేపీ నేత, మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్‌లు సైతం మూడో దశలో ఎన్నికల పరీక్ష ఎదుర్కోనున్నారు. మొత్తంగా మూడవ దశ ఎన్నికల బరిలో ఉన్న హై ప్రొఫైల్ నేతల్లో ఎవరి విజయావకాశాలు ఎలా ఉన్నాయి.. ఎవరు ఎలాంటి సవాళ్లను ఎదుర్కోనున్నారో చూద్దాంఅమిత్ షాకేంద్ర హోంమంత్రి అమిత్ షా గుజరాత్‌లోని గాంధీనగర్ లోక్‌సభ స్థానం నుంచి మరోసారి పోటీ చేస్తున్నారు. గత పర్యాయం ఈ స్థానం నుంచి గెలిచి ఎంపీ అయిన షా ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి సోనాల్ పటేల్‌తో తలపడుతున్నారు. గాంధీనగర్ స్థానం భారతీయ జనతా పార్టీకి బలమైన కోటగా పరిగణిస్తారు. అమిత్ షా కంటే ముందు లాల్ కృష్ణ అద్వానీ ఇక్కడ నుంచే ఎంపిగా ప్రాతినిధ్యం వహించారు. అమిత్ షా 2019 లోక్‌సభ ఎన్నికల్లో గాంధీనగర్ స్థానం నుంచి తొలిసారిగా పోటీ చేసి గెలవగా.. ఇప్పుడు రెండోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

జ్యోతిరాదిత్య సింధియాంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈసారి ఎన్నికల్లో తన పాత కోట 'గుణ' లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేశారు. సింధియా ఈసారి ఎన్నికల్లో బీజేపీ గుర్తుపై పోటీ చేయగా, గత పర్యాయం కాంగ్రెస్ టికెట్‌పై ఎన్నికల్లో పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఓడిపోయారు. ఈసారి సింధియా బీజేపీ అభ్యర్థిగా పునరాగమనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి యదువేంద్ర సింగ్ యాదవ్ నుంచి సింధియా పోటీ ఎదుర్కొంటున్నారు. యదువేంద్ర యాదవ్ బీజేపీలో ఉండి అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌లో చేరారు. మన్సుఖ్ మాండవియా..మోదీ ప్రభుత్వంలో కీలక శాఖలను నిర్వహించిన కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవియా మూడో దశ పోలింగ్‌లో అగ్నిపరీక్షను ఎదుర్కోనున్నారు. మాండవ్య గుజరాత్‌లోని పోర్‌బందర్ పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి లలిత్ భాయ్ వసోయాతో తలపడుతున్నారు. పోర్‌బందర్ లోక్‌సభ స్థానం బీజేపీకి బలమైన స్థానాల్లో ఒకటి. నిరంతరం విజయాలను నమోదు చేస్తోంది. అయితే ఈసారి ఇక్కడ గట్టి పోటీ నెలకుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఎస్పీ సింగ్ బఘేల్..మోడీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఎస్పీ సింగ్ బఘేల్ మూడో దశలో ఎన్నికల పరీక్ష ఎదుర్కొంటున్నారు. ఆగ్రా రిజర్వ్‌డ్ స్థానం నుంచి ఎస్పీ బఘేల్‌పై సమాజ్‌వాదీ పార్టీనుంచి సురేశ్ చంద్ర కదమ్, బహుజన్ సమాజ్ పార్టీ నుంచి పూజా అమ్రోహి బరిలోకి దిగడంతో త్రిముఖ పోరుకు దారితీసినట్టయింది. దళితుల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న ఈ స్థానంలో బీఎస్పీ ఎన్నడూ గెలవలేకపోయింది. అయితే ప్రతిసారీ రెండో స్థానంలోనే కొనసాగుతూ వచ్చింది. పూజా అమ్రోహి వ్యక్తిగత ఇమేజి తోడవడంతో ఈసారి పోటీ మరింత రసవత్తరంగా మారింది. సుప్రియా సూలే..మూడో దశ లోక్‌సభ ఎన్నికల్లో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు శరద్ పవార్ కుటుంబం అగ్నిపరీక్షను ఎదుర్కోనుంది. శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే తన సాంప్రదాయ బారామతి స్థానం నుంచి మూడోసారి పోటీ చేశారు. సూలేపై అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ పోటీ చేస్తున్నారు. ఎన్సీపీలో చీలిక తర్వాత శరద్ పవార్, అజిత్ పవార్ రెండు వర్గాలుగా విడిపోయిన విషయం తెలిసిందే. ఈ పరిస్థితుల్లో సీటు కాపాడుకోవడమే సుప్రియా సూలేకు ఒక పెద్ద సవాల్‌గా మారింది. శివరాజ్ సింగ్ చౌహాన్..మధ్యప్రదేశ్ మాజీ సీఎం, బీజేపీ అగ్రనేతల్లో ఒకరైన శివరాజ్‌సింగ్ చౌహాన్ ఈసారి 'విదిశ' లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన కాంగ్రెస్ అభ్యర్థి ప్రతాప్ భాను శర్మతో పోటీ పడుతున్నారు. శివరాజ్ సింగ్ 20 ఏళ్ల తర్వాత లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేశారు. అంతకు ముందు 2005 వరకు ఈ స్థానం నుంచి ఎంపీగా పనిచేశారు. ఇప్పుడు బీజేపీ ఆయనను జాతీయ రాజకీయాల్లోకి తీసుకురావాలని నిర్ణయించుకుని మళ్లీ విదిశ స్థానం నుంచే బరిలోకి దింపింది. డింపుల్ యాదవ్..మైన్‌పురి లోక్‌సభ స్థానం నుంచి ములాయం సింగ్ యాదవ్ రాజకీయ వారసత్వాన్ని కైవసం చేసుకునేందుకు అఖిలేష్ యాదవ్ భార్య డింపుల్ యాదవ్‌ను బరిలోకి దించారు. ఈ స్థానంలో బీజేపీ జైవీర్ సింగ్‌ను బరిలోకి దించగా, బీఎస్పీ నుంచి శివప్రసాద్ యాదవ్ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 1996 నుంచి ఈ సీటును సమాజ్‌వాదీ పార్టీయే గెలుచుకుంటూ కంచుకోటగా మార్చుకుంది. మోడీ హవాలోనూ ఆ పార్టీ ఈ సీటును నిలుపుకోగలిగింది. ములాయం సింగ్ యాదవ్ మరణం తర్వాత డింపుల్ యాదవ్ ఉప ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. ముక్కోణపు పోటీలో బీజేపీ ఈసారి ఈ సీటును గెలుపొందాలని ప్రయత్నిస్తోంది. దీంతో పాటు ములాయం కుటుంబానికి చెందిన ఇద్దరు నేతలు కూడా ఈ దశలోనే ఎన్నికలు ఎదుర్కొంటున్నారు. శివపాల్ యాదవ్ కుమారుడు ఆదిత్య యాదవ్ 'బదౌన్' స్థానం నుంచి, రామ్ గోపాల్ యాదవ్ కుమారుడు అక్షయ్ యాదవ్ ఫిరోజాబాద్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. 2019లో సమాజ్‌వాదీ పార్టీ ఈ రెండు స్థానాల్లోనూ ఓడిపోయినా ఈసారి హోరాహోరీ పోరు నెలకొంది. ఈ పరిస్థితుల్లో ములాయం కుటుంబం సీట్లు కాపాడుకుంటుందో లేదో చూడాలి. దిగ్విజయ్ సింగ్..మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత రాజ్‌గఢ్ లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేశారు. 1991లో దిగ్విజయ్ ఈ స్థానం నుంచి పోటీ చేసి భారీ ఓట్లతో గెలుపొందారు. రాజ్‌గఢ్ ఆయన సంప్రదాయ స్థానం, అందుకే కాంగ్రెస్ ఆయనను పోటీకి దింపింది. ఈసారి ఆయన బీజేపీ అభ్యర్థి రోడ్మల్ నాగర్ నుంచి పోటీ ఎదుర్కొంటున్నారు. మోడీ వేవ్‌లో ఈ సీటును బీజేపీ కైవసం చేసుకున్నప్పటికీ దిగ్విజయ్ సింగ్ ఎంట్రీతో పోటీ ఆసక్తికరంగా మారింది.



## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి....

**జిల్లా వైద్యాధికారి సుమన్ మనోహర్ రావు....**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట:**

ఇల్లంతకుంట మండలం కేంద్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుమన్ మోహన్ రావు మండుటెండలో గాలిపల్లి పల్లె దవాఖానా పరిధిలోని ముస్కానిపేట గ్రామ పంచాయితీ లోని ఔట్ రీచ్ సెషన్ లో ఆరోగ్య సేవలను సమీక్షించారు .వేసవి ఎండలు సాదారణం కన్నా అధికంగా వుంటున్న నేపధ్యంలో ఎండ దెబ్బ తగలకుండా ఉండే జాగ్రత్తలు తెలిపిఉపాధి హామీ పథకం కార్మికులకు సరిప ప్రథమ చికిత్స మందులు ఓ. ఆర్.యస్. పంపిణీ తోపాటు రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచించారు మండలంలో ఎండల్ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు మిట్ట మధ్యాహ్నం బయటికి వెళ్లవద్దని చూచించారు ఇళ్ళంతకుంట మండలం రెడ్ జోన్ పరిధిలో ఉన్నదని అన్నారు మరియు వైద్యసేవలు అందిస్తున్న సిబ్బందిని తమ ఆరోగ్యం కాపాడుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచించారు ఈ కార్యక్రమానికి మండల వైద్యాధికారిణి డాక్టర్ శరణ్యా, సీ హెచ్ ఓం బాల్ చందర్, సూపర్వైజర్ నయీమ్, ఎ.ఎన్.ఎం సులోచన, కవిత, ఆషా రాజమని, రుజన పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా శ్రావణ్




తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి: యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగాబెజ్జంకి మండలంలోనిచిలాపూర్ గ్రామానికి చెందిన శానగొండ శ్రావణ్ కుమార్ నియామకం అయ్యారు . ఈ మేరకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నియామక పత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ,రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ శివసేనారెడ్డికి, కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షులు పడాల రాహుల్, బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులకు మరియు చిలాపూర్ గ్రామ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మేరు కుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి.

### – ప్రచార కార్యదర్శి ఓదెల నరేష్

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ : వేములవాడ**



5వ తేదీన జరగబోయే మీరు కుల ఆత్మీయ సమ్మేళనానికి కులస్తులు భారీగా తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ కుల సంఘం ప్రచార కార్యదర్శి ఓదెల నరేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశానికి తరలివచ్చే కుల బాంధవులందరూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనాలని కోరారు. అలాగే మీరు కులస్తులకు ఎంతో కృషిచేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఓదెల శ్రీనివాస్, జేఏసీ కన్వీనర్ తెలంగాణ రాష్ట్ర సంఘం మునిగాల రాము ఉన్నారని ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి ఆత్మీయ సమ్మేళనం దువ్వాస్ ఫంక్షన్ హాల్ మొదటి బైపాస్ జగిత్యాల రోడ్డు వేములవాడలో జరుగురని తెలిపారు.

## నిర్వహణ కొరవడి..? లక్ష్యం నీరుగారి..!



కోనరావుపేట : గ్రామాలను బలోపేతం చేయటంతోపాటు పారిశుద్ధ్యం మెరుగుపర్చటం, ప్రజల ఆరోగ్యం పెంపునకు ఆహ్లాద వాతావరణం కల్పించటానికి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గ్రామానికో పల్లె ప్రకృతివనం ఏర్పాటు చేసింది. కానీ క్షేత్ర స్థాయి అమలులో పాలకులు, అధికారుల మధ్య సమన్వయలోపంతో నిర్వహణ లేక ఆదరణ కోల్పోతున్నాయి. ఏపుగా పెరిగిన పచ్చని పలు రకాల పండ్ల, పూల, ఇతర మొక్కలు ఎండిపోయాయి. పల్లె ప్రకృతి వనాలు మద్యం ప్రియులకు అడ్డాగా మారటంతో లక్ష్యం నీరుగారుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మూడేళ్లక్రితం గ్రామానికో పల్లె ప్రకృతివనం ఏర్పాటు చేశారు. ఒక్కొక్క వనానికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.2 లక్షలు కేటాయించగా.. మరికొన్ని గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచి ప్రత్యేక చొరవతో సుమారు రూ.50 వేల వరకు అదనంగా కేటాయించి పనులు చేశారు. వనంలో పలు పచ్చదనం సంతరించే చెట్లతో పాటు పూల, పండ్ల, ఆరోగ్యానికి ఉపకరించే వేప, మొక్కలు నాటారు. మొక్కల మధ్య ప్రజలు నడవటానికి ట్రాక్, కూర్చోవటానికి సిమెంటు, ఇనుప బెంచీలు, ఊయలలు, చుట్టూ కంచె ఏర్పాటు చేశారు.

# చేవెళ్లలో ట్రైయాంగ్యులర్ ఫైట్

**హైదరాబాద్:** చేవెళ్ల రాజకీయాలు ఈసారి ఆసక్తికరంగా మారాయి. అక్కడ పోటీ చేయబోతున్న కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు గతంలో బీఆర్‌ఎస్ నుంచి గెలిచినవారే. ఈసారి ఆ ఇద్దరు అభ్యర్థులనే ప్రత్యర్థులుగా ఎదుర్కోబోతుంది బీఆర్‌ఎస్. కాంగ్రెస్, బీజేపీ రెడ్లకు టికెట్లు ఇస్తే.. బీఆర్‌ఎస్ బీసీని బరిలోకి దించుతోంది. 2014, 19 లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గం నుంచి రెండుసార్లు బీఆర్‌ఎస్ అభ్యర్థులు గెలిచారు. 2014లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్‌పై గెలుపొందారు. 2019లో బీఆర్‌ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన రంజిత్ రెడ్డి.. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డిపై విజయం సాధించారు.



మారిన రాజకీయ పరిణామాలతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి బీజేపీలోకి వెళ్లగా, రంజిత్ రెడ్డి లేటెస్ట్‌గా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పుడు ఇద్దరు నేతలు కూడా ఆయా పార్టీల నుంచి అభ్యర్థులుగా రంగంలోకి దిగనున్నారు.ప్రస్తుతం జాతీయ పార్టీల నుంచి పోటీ చేస్తున్న మాజీ బీఆర్‌ఎస్ నేతలను ఎదుర్కొనేందుకు గులాబీ పార్టీ మూడోసారి కొత్త అభ్యర్థిని ఎంపిక చేసింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రాజకీయంగా గుర్తింపు ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌ను అభ్యర్థిగా ఖరారు చేసింది. బీఆర్‌ఎస్ అభ్యర్థి మాజీ బీఆర్‌ఎస్ నేతలను ఎదుర్కొనేందుకు అనుగుణంగా వ్యూహాలను సిద్ధం చేసే పనిలో పడ్డారు.జిల్లాకు చెందిన సీనియర్ నేత మాజీమంత్రి సబిత ఇంద్రారెడ్డి నివాసంలో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. గతంలో బీఆర్‌ఎస్ నుంచి గెలిచిన ఆ ఇద్దరు నేతలను ఎదుర్కొనేందుకు వ్యూహ రచన రెడీ చేశారు. ప్రత్యర్థులుగా ఉన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రంజిత్‌రెడ్డిని ఓడించి.. చేవెళ్ల ఎంపీ నియోజకవర్గంలో పార్టీకి ఉన్న పట్టును కొనసాగించాలని భావిస్తున్నారు బీఆర్‌ఎస్ నేతలు.చేవెళ్ల ఎంపీ నియోజకవర్గ పరిధిలోని.. శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, మహేశ్వరం, చేవెళ్ల అసెంబ్లీ సెగ్మెంట్లలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. గ్రామీణ ప్రాంతంలోని వికారాబాద్, తాండూర్, పరిగి నియోజకవర్గాల్లో హస్తం పార్టీ ఎమ్మెల్యేలు గెలుపొందారు. మెజారిటీ ఓటర్లు పట్టణ ప్రాంతంలోనే ఉండటంతో కచ్చితంగా తమకు కలసి వస్తుందని బీఆర్‌ఎస్ అంచనా వేస్తోంది.గతంలో బీఆర్‌ఎస్ అభ్యర్థులుగా పోటీ చేసిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుంచి పోటీ చేస్తుండటం బీఆర్‌ఎస్‌కు కాస్త ఇబ్బందికరంగా మారింది. కొంత క్యాడర్, లీడర్లు ఆ నేతలతో వెళ్లిపోయారు. ఇప్పుడున్న సొంత పార్టీ నేతలు సంపూర్ణంగా సహకరిస్తే తప్ప గెలుపు అంత ఈజీ కాదన్న అనుమానాలు కూడా బీఆర్‌ఎస్ నేతల్లో వ్యక్తం అవుతున్నాయి.కాంగ్రె?సను చేవెళ్లలో అసంతృప్తుల బెడద వెంటాడుతోంది. అభ్యర్థి ఎంపిక విషయంలో చివరి వరకూ తర్జనభర్జనలు పడిన కాంగ్రెస్ చివరకు బీఆర్‌ఎస్ సిటింగ్ ఎంపీ రంజిత్ రెడ్డిని తీసుకొచ్చి టికెట్ ఇచ్చింది. నిజానికి, ఆయన కంటే ముందే పార్టీలో చేరిన మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి, ఆయన భార్య, వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డికి చేవెళ్ల టికెట్ ఇస్తామని హామీ ఇచ్చింది.దీంతో ఆమె ప్రచారం కూడా మొదలుపెట్టారు. మాజీ ఎమ్మెల్యే కేఎల్లాఆర్ తదితరులు కూడా ఈ సీటు ఆశించారు. కానీ, అనూహ్యంగా రంజిత్‌రెడ్డికి టికెట్ ఇచ్చి సునీతకు మల్కాజిగిరి కేటాయించారు. అయితే, రంజిత్ రెడ్డికి టికెట్ ఇవ్వడాన్ని కాంగ్రెస్ సీనియర్లు కొందరు ఇంకా జీర్ణించుకోవడం లేదు.

అసంతృప్త నేతలను దారికి తెచ్చుకునే విషయంలో కాంగ్రెస్ నాయకత్వంతోపాటు రంజిత్ రెడ్డి కూడా ఇంకా పూర్తిస్థాయిలో సఫలం కాలేదు. ప్రచారంలో కొందరు అంటీముట్టనట్లుగానే వ్యవహరిస్తున్నారు.కొన్నిచోట్ల బహిరంగంగానే ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రశ్నించడం గమనార్హం. నిన్నమొన్నటి వరకు కాంగ్రెస్ కేడర్‌పై కేసులు పెట్టిన వారిని తీసుకొచ్చి ఇప్పుడు వారి తరఫున ప్రచారం చేయమంటే ఎలా చేస్తామని ప్రశ్నిస్తున్నారు. అసంతృప్త నేతలను పార్టీ నేతలు బుజ్జగించే యత్నాలు చేస్తున్నారు.

చేరికలూ గందరగోళంగా మారాయి.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కాంగ్రె?సలో చేరేందుకు సిద్ధమై వెనక్కి వెళ్లిపోయారు. పార్టీలో చేరాలనుకుంటున్న నాయకుల భవిష్యత్తుకు హామీ ఇచ్చేవారు.. పార్టీలోని సీనియర్లకు నచ్చచెప్పి భరోసా ఇచ్చేవారు లేకపోయారు. ఉమ్మడి జిల్లాలో కొంత పట్టున్న మహేందర్ రెడ్డి పూర్తిస్థాయిలో మల్కాజి గిరిపైనే దృష్టి కేంద్రీకరించారు. ఈ నేపథ్యంలోనే, నిన్నమొన్నటి వరకు చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి ఇక్కడ గెలుపును సవాల్‌గా తీసుకుని పని చేస్తున్నారు.బీజేపీ తన అభ్యర్థిని ఎంతో ముందుగానే ప్రకటించింది! దాంతో, ఆ పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అందరి కంటే ముందే ప్రచారం ప్రారంభించారు. తాజా రాజకీయ పరిస్థితులను తనకు అనుకూలంగా మలచుకుంటూ దూసుకుపోతున్నారు. నిజానికి, ఈ పార్లమెంటు పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో నాలుగు బీఆర్‌ఎస్, మూడు కాంగ్రెస్ గెలిచాయి.బీజేపీ ఒక్క సీటు కూడా గెలవలేదు. అప్పటి పరిస్థితులతో పోలిస్తే పూర్తి భిన్నమైన వాతావరణం ఇప్పుడు నెలకొంది. అసెంబ్లీ ఎన్నికల్లో మూడో స్థానంలో నిలిచిన కాషాయ పార్టీ ఇప్పుడు కాంగ్రెస్, బీఆర్‌ఎ?సలకు సవాల్ విసురుతోంది. విశ్వేశ్వర్ రెడ్డి వ్యూహాత్మకంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.భారీ బహిరంగ సభలు కాకుండా క్షేత్రస్థాయికి వెళ్లి ఆయా వర్గాలతో వేర్వేరుగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు.తనను ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గంలో ఏమేం చేస్తానో చెబుతూ 'చేవెళ్ల సంకల్ప పత్రాన్ని' విడుదల చేశారు. నియోజకవర్గవ్యాప్తంగా 3,700 కిలోమీటర్ల మేర తాను చేసిన ప్రజా ఆశీర్వాద యాత్రలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి ఇందులో సంకల్పం చెప్పుకొన్నారు.ప్రధాని మోదీ పేరునే ప్రధాన ప్రచారాస్త్రంగా మలచుకుని ఓట్లు అడుగుతున్నారు. ఆయన గెలుపు కోసం బీజేపీ కేడర్‌తోపాటు ఆ పార్టీ అనుబంధ సంస్థలు చాప కింద నీరులా పనిచేస్తున్నాయి. పట్టణ ప్రాంతాల్లో పార్టీకి సానుకూల పరిస్థితులు ఉండడంతో గ్రామీణ ప్రాంతాలపై బీజేపీ ఎక్కువ ఫోకస్ పెడుతోంది.ఇక, విశ్వేశ్వర్ రెడ్డి భార్య, అపోలో ఆస్పత్రుల జేఎండీ సంగీతారెడ్డి కాలనీ అసోసియేషన్లు, మహిళా సంఘాలతో ప్రత్యేకంగా సమావేశమవుతున్నారు. ప్రచారంలోకి జాతీయ నాయకులను కూడా రంగంలోకి దింపాలని బీజేపీ నిర్ణయించింది. త్వరలో ప్రధాని మోదీ కూడా నియోజకవర్గంలో పర్యటించనున్నారు.చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో మూడు సెగ్మెంట్లు హైదరాబాద్‌లో అంతర్భాగంగా ఉండగా మిగతా నాలుగు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. వీటిలో దాదాపు 65 శాతం పట్టణ ఓటర్లే. వీరిలో అత్యధికులు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి స్థిరపడినవారే. గెలుపోటములను శాసించే స్థితిలో ఉండడంతో వీరి ఓట్లు కీలకంగా మారాయి.సిటింగ్ సీటును కాపాడుకునేందుకు బీఆర్‌ఎస్ తంటాలు పడుతోంది.

అసెంబ్లీ ఎన్నికల్లో 4 సెగ్మెంట్లలో గెలవడమే కాకుండా లక్షకుపైగా ఓట్లను అధికంగా సాధించిన ఈ పార్టీ.. పార్లమెంటు ఎన్నికల్లో తొలి నుంచీ గడ్డు పరిస్థితులనే ఎదుర్కొంటోంది.సిటింగ్ ఎంపీ రంజిత్ రెడ్డికే టికెట్ ఇచ్చిన తర్వాత ఆయన కాంగ్రె?సలోకి వెళ్లిపోయారు. ఆయనతోపాటు కొంతమంది ముఖ్య నేతలు కూడా అదే బాట పట్టారు.బీసీల్లో కొంత పట్టున్న కాసాని జ్ఞానేశ్వర్‌ను బీఆర్‌ఎస్ బరిలోకి దింపింది. తద్వారా ఇక్కడ బీసీ కార్డును ప్రయోగిస్తోంది. ఉమ్మడి జిల్లాలో మంచి పట్టు ఉండడంతో సబితారెడ్డికి బాధ్యతలను అప్పగించారు.